మూడోరోజు కొనసాగిన 'ప్రజాపాలన'

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. నల్లెల్ల, తట్టుపల్లి, గుండ్రాతిమడుగు(విలేజ్)తదితర గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు బూర్గుపాడు, తెల్ల బండతండా, కస్నాతండా, తహసీల్దార్‌బంజర గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చలపతిరావు, తహసీల్దార్‌నాగభవాని పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం, బాల్నిధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం ఎంపీపీ అరుణ ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, సర్పంచులు గుగులోతు లక్ష్మీలక్‌పతి, దార ఆనంద్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మాతండా, బోట్యతండాలలో ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి ప్రారంభించారు.

ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర: ఆరు గ్యారంటీ పథకాల అమలుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని బొమ్మకల్లు, గంట్లకుంట, రామచంద్రుతండా, కాన్వాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


కురవి: దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి


మరిపెడ రూరల్: తండధర్మారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ అరుణ

తొర్రూరు రూరల్: మండలంలో అరిపిరాల, గోపాలగిరి, మాటేడు, సోమారపుకుంట తండాల్లో ప్రజాపాలన కార్యక్రమాలను ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డీపీఓ రఘువరన్, తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ కుమార్, సర్పంచ్‌లు రావుల మమతరెడ్డి, వల్లపు శోభ, ధర్మరాపు శ్రీనివాస్, బానోతు యాకమ్మ, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ ధర్మరాపు కిరణ్ పాల్గొన్నారు.

తొర్రూరు: ప్రజాపాలన కార్యక్రమం పేదలకు వరమని డీఆర్‌డీఓ సన్యాసయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం డీఆర్‌డీఓ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని విస్సంపల్లి, తుమ్మలచెరువు తండా గ్రామ పంచాయతీల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని నాలుగు పంచాయతీల్లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన సభల్లో 1251 దరఖాస్తులను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజనరేందర్, తహసీల్దార్ ఇమ్మానుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.


డోర్నకల్: కస్నాతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


పెద్దవంగర: బొమ్మకల్లులో పరిశీలిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి


తొర్రూరు: దరఖాస్తులు స్వీకరిస్తున్న డీఆర్‌డీఓ సన్యాసయ్య


తొర్రూరు రూరల్: గోపాలగిరిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నెల్లికుదురు: మండలంలోని హనుమాన్ నగర్ తండా, నల్లగుట్టతండా, వావిలాల, కాస్య తండాల్లో మొత్తం 997 దరఖాస్తులు అందాయని ఎంపీడీఓ శేశాద్రి, తహసీల్దార్ రాజు తెలిపారు.

గంగారం: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారలు సురేష్, నిలోఫర్ అజ్మీ, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ పాల్గొన్నారు.

అమరుల సేవలు చిరస్మరణీయం

మహబూబాబాద్ రూరల్: సీపీఐ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథిరెడ్డి అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అయోధ్య గ్రామంలో సీపీఐ అమరుల యాదిలో వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కట్లోజు పాండురంగాచారి, తండ సందీప్, బండారి శ్రీను, సారయ్య, జినుక నాగయ్య, చెక్కల రాజు, చెక్కల వీరయ్య, జినుక రవీందర్, గిద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

తొర్రూరు: విద్యార్థులు చదవుకునే వయసులో సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సీఐ సత్యనారాయణ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్‌లో కల్చరల్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్ మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం

నెల్లికుదురు: విద్యతోనే సమాజంలో గౌరవం ఉంటుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ సూచించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం స్టడిమెటీరియల్ అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మోటివేషన్ స్పీకర్ విజయ్ కుమార్, డైరెక్టర్ నరేష్, ఉపాధ్యాయులు కర్ణాకర్, శేఖర్, రవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



కురవి: జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని రాజోలు పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు హెచ్‌ఎం అల్ల రవికుమార్, పీఈటీ దార్ల సునీల్ తెలిపారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు తొర్రూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వాంకుడోతు వినయ్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, బీకు చౌహాన్, సురేష్, లింగమూర్తి, రవికుమార్, రాజేశ్వరి, వీరభద్రం, వీరన్న, నజీమున్నీసా, అఫ్జల్, ప్రభాకర్, చలపతి పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరణ



నెల్లికుదురు: స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో 1991–92 సంవత్సరంలో పది చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల హెచ్‌ఎం.జీవన్ కుమార్‌కు ప్రింటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీను, సంపత్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణ, యాదగిరి, వెంకన్న, అశోద భాస్కర్, శంకర్, లోకేష్, మధుకర్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



గూడూరు: గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు శనివారం జిల్లా పాఠశాల ప్యానల్ టీం సభ్యులు మండలంలోని ఊట్ల మట్టెవాడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదుల పరిశుభ్రత, నాణ్యమైన ఆహారంపై విద్యా నైపుణ్యాలు, విద్యాబోధనపై తరగతుల వారీగా పరిశీలించారు. కార్యక్రమంలో ప్యానల్ టీం ప్రధానోపాధ్యాయుడు డీఎస్ శర్మ, ఈరూలాల్, హీరాసింగ్, స్వామి, అనురాధ, రమణ, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుజాత 8వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు ఇంగ్లిష్ వర్క్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు స్నేహలత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక



దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో గల జిల్లాపరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి తిరుమలేష్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సంజయ్‌కుమారు శనివారం తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22, 23 తేదీల్లో తొర్రూరు పట్టణంలో రాష్ట్రస్థాయిలో జరిగిన సేవక్‌తక్రా క్రీడల్లో కాంస్య పతకాన్ని సాధించినట్లు తెలిపాడు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దవంగర: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పీఆర్టీయూ టేబుల్ క్యాలెండర్‌ను సంఘం మండల అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్‌రెడ్డి సోమయ్యతో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, కవిరాజు, నరేందర్‌రెడ్డి, యాకుబ్ పాషా, శ్రీధర్, రవి కుమార్, సురేష్, హైమ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచలో శనివారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపాడు. అక్రమంగా తరలిస్తున్న గ్రామానికి చెందిన గోపారపు సోమయ్య అనే వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు ఇష్టంతో చదవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని ముడుపుగల్ ఎంపీపీఎస్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తాను చిన్నతనం నుంచే ఎంతో కష్టపడి ఇష్టంతో చదివానని, అదే ఈ రోజు తనను ఎమ్మెల్యే అయ్యే స్థితికి తీసుకువచ్చిందన్నారు. విద్యార్థులు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే ఎదుట ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కల్లెం వీరారెడ్డి, ఆర్డీఓ అలివేలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ యాస రమవెంకటరెడ్డి, ఎంపీటీసీ మిట్టకంటి రాంరెడ్డి, రామయ్య, వార్డు సభ్యులు తండ సందీప్, ఉపాధ్యాయులు యాకయ్య, సునీత, ఇద్దయ్య, సరిత, ప్రసాదరావు పాల్గొన్నారు.


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మద్యంతాగి వాహనాలు నడపొద్దు

గార్ల: నూతన సంవత్సరం వేడుకల్లో నేడు ఆదివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై జీనత్‌కుమార్ హెచ్చరించాడు. శనివారం ఆయన మాట్లాడారు. ఎలాంటి అనుమతి లేకుండా డీజేలు పెట్టి రోడ్లపై అల్లరి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నాడు. రాత్రి 12 తర్వాత ఎవరైనా రోడ్లపై తిరిగితే కేసులు నమోదు చేస్తామన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



గార్ల: మండలంలోని పూమ్యాతండాకు చెందిన రైతు బి.రవి ఆవు విద్యుదాఘాతానికి గురై శనివారం మృతిచెందింది. సంఘటనా స్థలాన్ని విద్యుత్ ఏఈ మహేంద్ర బాబు సందర్శించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

ఇచ్చిన హామీలను అమలుచేస్తాం

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దంతాలపల్లి: గత చరిత్ర చూసినట్లయితే ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు విస్మరించలేదని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మండలంలోని బీరిశెట్టిగూడెం, గున్నెపల్లి, రేపోని గ్రామాలలో మూడోరోజు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో శనివారం ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నాడు. ఎవరైనా పనుల్లో కమిషన్ అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గున్నెపల్లి గ్రామంలో ఇంత వరకు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

బస్సు సౌకర్యం కల్పించాలి

తొర్రూరు రూరల్: మండలంలోని సోమారపుకుంట తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్య తీసుకోవాలని, ఇటీవల భారీ వర్షాలతో తెగిపోయిన ఆకేరు వాగుపై ఉన్న చెక్‌డ్యాం నిర్మించాలని కోరుతూ సర్పంచ్ బానోతు యాకమ్మతోపాటు తండావాసులు కోరారు. శనివారం ప్రజాపాలనకు వచ్చిన తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి


దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల: అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించారు. శనివారం మండలంలోని సేరిపురం, పోచారం గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామసభల్లో దరఖాస్తుల కొరత లేకుండా, దరఖాస్తులు అడిగిన ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ భట్టు నాగరాజు, డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్ స్వాతిబిందు, మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఎంపీడీఓ రవీందర్, సీఐ బాబూరావు, ఎస్సై జీనత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మండలంలోని పినిరెడ్డిగూడెంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం గ్రామస్తులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భిక్షపతి, సైదయ్య, వెంకట్‌రెడ్డి, నవీన్, మల్లేష్, వీరన్న ఉన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ లాంటి విజ్ఞానశాస్త్ర వేదికలను విద్యార్థులు ఉపయోగించుకొని శాస్త్రీయ దృక్పథం, విషయ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ వి.గురునాథరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణి, వసంత, సంధ్య, సునీత, శ్రీలత, వీణ, విజయలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.


అందజేసిన బహుమతులతో విద్యార్థులు

పెండింగ్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి


మాట్లాడుతున్న రాజేందర్‌గౌడ్

నెహ్రూసెంటర్: గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. సంఘం జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గీత కార్మికులకు తాటివనం పెంపునకు 5ఎకరాల భూమి కేటాయించాలని, తాటిచెట్టు ఎక్కేందుకు గీత కార్మికులకు సేఫ్టీమోకులను అందజేయాలన్నారు. గీత కార్పొరేషన్‌కు చైర్మన్‌తోపాటు పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే భద్రసేనాగౌడ్, గద్దం సమ్మయ్యగౌడ్, మద్యాల శ్రీనివాస్‌గౌడ్, లింగాల వీరభద్రంగౌడ్, మహేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రమేష్‌గౌడ్, వేణుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ మాట్లాడుతూ.. దేశంలో అందరికీ సమానమైన విద్య, సమానమైన హక్కులు, ఉపాధి అవకాశాల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్‌ఎఫ్‌ఐ అని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శులు బానోత్ సింహాద్రి, నాయకులు రాజేష్, జస్వంత్, ఆది, చందు శ్రీకర్ పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న సంఘం నాయకులు

సంక్షిప్త సమాచారం

ఇరుముడి పూజలు



కేసముద్రం: మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో ఇరుముడి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాములు అయ్యప్పమాల ధరించి 41రోజులు పూర్తయిన సందర్భంగా, ఆలయంలో ప్రధాన పూజారి విష్ణు నారాయణ పాట్టి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు పోలెపల్లి యాకుబ్‌రెడ్డి, సబ్‌స్టేషన్‌తండాజీపీ సర్పంచ్ గుగులోతు వెంకన్న, బిచ్చు, రవి, వీరన్న పాల్గొన్నారు.

మిర్చితోట పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో శనివారం మిర్చి తోటలను ఇన్‌చార్జ్ ఏఓ రామకృష్ణ పరిశీలించాడు. మిర్చిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు ఇచ్చాడు. ప్రస్తుతం చలి ఎక్కువగా ఉండటం ద్వారా తోటలో బూడిద తెగులు వస్తుందన్నారు. దీని నివారణకు గానూ మైక్లోబూతానిల్ (ఇండెక్స్) 250 గ్రాములు, 500 గ్రాముల మల్టీ కలిపి ఎకరాకు స్ప్రే చేయాలన్నారు.

సన్నబియ్యం అందించాలి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా పేదల ప్రజలకు సన్నబియ్యం అందించాలని ఎంసీపీఐ(యూ) మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ గోనె కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జాటోత్ బిచ్యానాయక్, మాధవాచారి, రమేష్ పాల్గొన్నారు.

పరామర్శ

మరిపెడ రూరల్: మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. శనివారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, గుడిపూడి నవీన్, మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

గార్ల: క్రీడలతో శారీరక మానసికోల్లాసం కలుగుతుందని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని పీవైఎల్ ఆధ్వర్యంలో మండలంలోని అంజనాపురం గ్రామంలో 4 మండలాల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్‌డీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, సక్రు, మంగీలాల్, మాన్యా, అజ్మీర వెంకన్న, భీముడు పాల్గొన్నారు.

నేడు అక్షింతల శోభాయాత్ర

మహబూబాబాద్ రూరల్: అయోధ్య శ్రీ రామచంద్రమూర్తి దేవాలయ ప్రాణప్రతిష్ఠ, స్వర్ణ అక్షింతల శోభాయాత్ర ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని శ్రీ రామ జన్మభూమి దీర్ఘ క్షేత్ర కమిటీ బాధ్యులు శనివారం తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులను నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. శనివారం ఉపాధ్యాయులు సురేష్), సత్యం, విజయ్‌రాజ్‌లను పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నక్క రవికుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సతీష్, రెహమాన్, రఘుపతి, రేణుకాదేవి, సోనీ, శ్రీలత పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప మాలధారులు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని అయ్యప్పస్వామివారి దేవాలయంలో పలువురు స్వాములు శనివారం ఇరుముడిధారణతో శబరిమలకు వెళ్లారు. బానోత్ వెంకన్న, అరుణ్, తేజావత్ సందీప్, భూక్య వినోద్, ఆంగోత్ లింగ్యా, తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల శోభాయాత్ర



డోర్నకల్: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, రాముడి ఫొటోలు, ఆహ్వాన పత్రికలతో శనివారం డోర్నకల్‌లో శోభాయాత్ర నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన వీధుల నుంచి బ్యాంక్ స్ట్రీట్‌లోని వేంకటేశ్వరాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.

నియోజకవర్గ పాస్టర్ల కమిటీ ఎన్నిక



డోర్నకల్: డోర్నకల్‌లో శనివారం జరిగిన పాస్టర్ల కమిటీ నియోజకవర్గస్థాయి సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాస్టర్ల కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా సెల్లా అబ్రహం, ఉపాధ్యక్షుడిగా రవిసాగర్, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా జె.డేవిడ్, కోశాధికారిగా డి.మల్హార్‌నాయక్, కార్యవర్గ సభ్యులుగా కృపావరం, మోషే, గౌరవ సలహాదారులుగా భాస్కర్, సీహెచ్ రామారావు, ప్రభాకర్, దేవరాజ్, జాషువా, తదితరులు ఎన్నికయ్యారు.

పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు



మరిపెడ రూరల్: మరిపెడ మండలం వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.

గార్ల: మండలంలోని గోపాలపురం హైస్కూల్‌లో శనివారం న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామచంద్రు, ఉపాధ్యాయులు శివ పాల్గొన్నారు.

తొర్రూరు: పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, కరస్పాండెంట్ జయప్రకాష్, ఉపాధ్యాయులు కుమారస్వామి, ఎల్లాగౌడ్, ప్రభాకర్, రాజు, భానుచందర్, రమేష్ పాల్గొన్నారు.